నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
12 | మహబూబ్‌నగర్, మంగళవారం 18 మార్చి 2025 | MAHABUBNAGAR NARAYANPET


తుమ్మిళ్ల సమీపంలో నెర్రెలుబారిన వరి పొలం

కానరాని నీటి జాడలు!

- అడుగంటుతున్న ఆర్డీఎస్
- తుంగభద్రనది వెలవెల
- తుమ్మిళ్ల పంపునకు అందని నదీ జలాలు
- పంటల పరిస్థితి ప్రశ్నార్థకం
- ఆదుకోని తెలంగాణ, ఏపీ ఉమ్మడి ఇండెంట్
- 2 టీఎంసీలు ఇస్తేనే పంటలు చేతికి..
- ఆందోళనలో ఆయకట్టు రైతులు

ఆర్డీఎస్ ప్రధాన కాల్వలో అడుగంటిన నీళ్లు


తనగల సమీపంలో ఎండిన మొక్కజొన్న పంట

అయిజ, మార్చి 17 : కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టలో నీటినిల్వలు అడుగంటిపోతున్నాయి. ఈనెల 5 నుంచి 13వ తేదీ వరకు తుంగభద్ర డ్యాం నుంచి విడుదల చేసిన నీళ్లు ఆర్డీఎస్ ఆనకట్టకు చేరాయి. అయితే నీటి రాక బంద్ కావడంతో క్రమేపీ నిల్వలు తగ్గిపోతున్నాయి. ఆర్డీఎస్ ఆయకట్టులో యాసంగిలో సాగైన పంటలు చివరి దశలో ఉన్నాయి. అయితే చివరి నాటికి నీళ్లు అందక పోతే ఎండిపోయే అవకాశాలు ఉండడంతో సాగుపై సందిగ్ధం నెలకొన్నది. తుంగభద్ర నదిలో నీటి జాడలు కనిపించకపోవడంతో తుమ్మిళ్ల పథకం పంపును అధికారులు ఈనెల 9న బంద్ చేశారు. దీంతో మొక్కజొన్న, వరి పంటలు వాడుపడుతుండడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఈ ఏడాది యాసంగిలో ఆర్డీఎస్ ఆయకట్టులోని 39వేల ఎకరాలకు నీళ్లి స్తామని ప్రభుత్వం ప్రక టించింది. దీంతో వరి, మొక్కజొన్న, జొన్న, వేరు శగ వంటి పంటలు సాగు చేశారు. కొందరు అక్టో బర్‌లో సాగు చేయగా.. మరి కొందరు నవం బర్‌లో చేశారు. అయిజ మండలంలో ప్రధానంగా 12వేల ఎకరాలకుపైగా వరి సాగైంది. వడ్డేపల్లి, రాజోళి మండలాల్లో మొక్కజొన్న, జొన్న, వేరు శగ పంటలు సాగు చేశారు. కానీ కేటాయించిన నీటివాటా 5.896 టీఎం సీలు ఇప్పటికే పూర్తిగా వినియో గించారు. ఇక చేసేది లేక కర్ణాటక సర్కారుపై రైతులు ఆధారప డ్డారు. తెలంగాణ ప్రభుత్వం కన్నడ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఏప్రిల్ రెండో వారం వరకు 2 టీఎంసీలు ఇస్తేనే పంటలు చేతికందే పరిస్థితి కనిపిం చడం లేదు. ఈ పంటలకు ఏప్రిల్ రెండో వారం వరకు సాగునీరు అందితేనే పంటల దిగుబడి వస్తుంది. లేకుంటే రూ.లక్షల పెట్టు బడి చేతికొచ్చే పరిస్థితి కని పిం చడం లేదని రైతులు వాపోతున్నారు.

ఆయకట్టులో ఎండుతున్న పంటలు

ఆర్డీఎస్ ఆయక ట్టులో పంటలు ఎండుతున్నాయి. ఆర్డీఎస్ ఆనకట్ట ద్వారా డీ-23 వరకు నీరు అందుతోంది. అయిజ మండలంలో వరి అధికంగా సాగు చేయడంతో ఆర్డీఎస్ నుంచి వస్తున్న నీటిని దిగువకు పంపాలని అధికారులు ప్రయత్ని స్తున్నా.. ఆనకట్టలో నీటి నిల్వలు తగ్గుతుండడంతో ప్రధాన కాల్వలో పారుదల అంతంత మాత్రంగానే ఉన్నది. ఆయకట్టుకు సాగునీరు అందకపోతే పంటల పరిస్థితి ప్రశ్నార్థకమే.. తుమ్మిళ్ల పంపునకు అందని జలాలు తుంగభద్ర నది సమీపంలో ఏర్పాటు చేసిన తుమ్మిళ్ల పంపునకు జలాలు అందకపోవడంతో ఈనెల 9వ తేదీనే నీటి విడుదలను అధికారులు నిలిపివేశారు. దీంతో తుమ్మిళ్ల ఆయకట్టు కింద.. తన గల సమీపంలో వరి, మొక్కజొన్న పంటలు ఎండుతున్నాయి.

ఆదుకోని ఉమ్మడి ఇండెంట్..

ఆర్డీఎస్, కేసీ కెనాల్ ఉమ్మడి ఇండెంట్ ఆదుకోలేదు. 60- 40 రేషియో ప్రకారం తెలంగా ణలోని ఆర్డీఎస్, ఏపీలోని కర్నూల్ జిల్లా కేసీ కెనాల్ ఉమ్మడి ఇండెంట్ ద్వారా తుంగభద్ర డ్యాం నుంచి నీటిని తీసుకు నేందుకు అవకాశం ఉన్నది. ఈ ఏడాది ఆర్డీఎస్ నీటి వాటా 5.896 టీఎం సీలు, కేసీ కెనాల్ నీటి వాటా 7.746 టీఎంసీలను ఉమ్మడిగా తీసుకున్నారు. అయినా ఆయక ట్టులోని పంటలకు సాగునీరు అంద లేదు. ఇరు రాష్ట్రాల సమన్వయంతో నీటిని విడుదల చేయిం చమున్నా కర్ణాటకలోని రైతులు, ఎత్తిపోతల పథకాలు ఏపీ, తెలంగాణ నీటి వాటాకు గండికొ ట్టారని అధికారులు, రైతులు వాపోతున్నారు. కర్ణాటకలోని రైతులు భారీ మోటార్ల సాయంతో నీటిని తోడేయడంతోనే దిగువకు తుంగభద్ర జలాలు చేరుకో లేదని అంటున్నారు.

సాగునీరియ్యాలె..

ఆరెకరాల్లో మొక్కజొన్న సాగు చేసినం. ఇంకో రెండు తడులు పారిస్తే పంట చేతికొస్తది. ఏట్లో నీళ్లు లేవని తుమ్మిళ్ల బంద్ పెట్టిండ్రు. తుమ్మిళ్ల నీళ్లు బంద్‌పెట్టడంతో మొక్కజొన్న, వేరుశనగ పంటలు ఎండుతున్నాయ్. లక్షల పెట్టుబడులు పెట్టినం. పంట చేతికిరాకుంటే నష్టపోతాం. సర్కారోళ్లు కనికరించి నీళ్లిచ్చి పంటలు చేతికొచ్చేలా చూడాలి. ఆర్డీఎస్ నీళ్లన్నా కిందకు పారించి పంటలకు అందించాలి. లేకుంటే పంటలు దెబ్బతిని అప్పులు పాలవడం ఖాయం.

- చాకలి గోపాల్, రైతు, తనగల, వడ్డేపల్లి మండలం, జోగుళాంబ గద్వాల జిల్లా

పంటలెండుతున్నయ్..

ఆయకట్టు కింద సాగు చేసిన పంటలు నీళ్లులేక ఎండుతున్నయ్. 4 ఎకరాల్లో మొక్కజొన్న పంట చేశా. 10 దినాలుగా ఆర్డీఎస్, తుమ్మిళ్ల నుంచి నీళ్లు వస్తలేవు. నీళ్లు బంద్ కావడంతో పంటలు ఎండుతున్నయ్. ఏప్రిల్ రెండో వారం వరకు నీళ్లిస్తేనే నవం బర్‌లో సాగు చేసిన మొక్కజొన్న, వేరు శగ పంటలు చేతికొ స్తాయ్. ప్రభుత్వం నీళ్లు అందించేలా చూడాలె. పంటలు ఎండితే అప్పుల పాలై ఇక రైతులకు చావే శరణ్యం.

- రాజు, రైతు, పెద్ద తాండ్రపాడు, రాజోళి మండలం, జోగుళాంబ గద్వాల జిల్లా

నీళ్లివ్వడంలో అలసత్వం

ఆర్డీఎస్, తుమ్మిళ్ల పథకాల కింద ఆయక ట్టుకు సాగునీళ్లు అందించడంలో అధికారులు, సర్కారు అలసత్వం ప్రదర్శిం చడంతోనే పంటలు ఎండుతున్నాయ్. అవసరం లేని సమయంలో ఆర్డీఎస్ నీటి వాటా నుంచి నీళ్లు తీసుకుని, ఇప్పుడు పంటలు ఎండబెతారా? అప్పటి సర్కారు ఏప్రిల్ చివరి వరకు సాగునీరు ఇచ్చేది. ఇప్పుడు నీటి వాటా పూర్తయిందంటూ ఎండ బెడుతున్నారు. ఏప్రిల్ 10 వరకు నీళ్లిచ్చేందుకు అధికారులు చూడాలి..

- గొల్ల గట్టన్న, రైతు, తనగల, వడ్డేపల్లి మండలం, జోగుళాంబ గద్వాల జిల్లా

ఒక తడికే అవకాశం

తుంగభద్ర నదిలో జలాలు స్వల్పంగా పెరుగుతున్నాయ్. 290.5 అడుగులకు చేరుకోగానే తుమ్మిళ్ల పంపును ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఈ పంపు హౌస్‌లో ప్రస్తుతం 290.3 అడుగుల నీటిమట్టం ఉన్నది. ఆర్డీఎస్ నీళ్లు డీ-23 వరకు చేరుకుంటున్నాయి. దిగువకు చేరేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రస్తుతం వస్తున్న నీటితో ఒక తడి పెట్టుకునేందుకు అవకాశం ఉంటుంది. తుంగభద్ర నదిలో నీటి మట్టం పెరగగానే తుమ్మిళ్ల పంపును ప్రారంభించి దిగువకు నీటి అందిస్తాం.

- విజయ్‌కుమార్‌రెడ్డి, ఈఈ ఆర్డీఎస్ ప్రాజెక్టు

ప్రభుత్వ వైఫల్యంతోనే ఎండుతున్న పంటలు

వనపర్తి జిల్లా పెద్దగూడెం తండాలో ఎండిన వరి పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

- నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి
- బూతు పురాణం పాలనను చరిత్ర క్షమించదు
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- వనపర్తి మండలం పెద్దగూడెం తండా శివారులో ఎండిన పంటల పరిశీలన

వనపర్తి, మార్చి 17 (నమస్తే తెలంగాణ) : ప్రభుత్వ వైఫల్యంతోనే గ్రామాల్లో పంటలు ఎండిపో యాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో బూతు పురాణంతోనే పాలన నడ పా ను కుంటే చరిత్ర క్షమిం చదని సింగిరెడ్డి చెప్పారు. సోమవారం వనపర్తి మండలం పెద్దగూడెం తండాలో ఎండిన వరి పొలాలను మాజీ మంత్రి పరిశీలించి రైతులతో మాట్లాడారు. అనంతరం ఎండిన పంటలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంటు సరఫరాలో ప్రభుత్వం రైతాంగానికి ఇబ్బందులు కల్గించడం వల్ల ఎక్కువ పంటలు ఎండిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీల్లో ఏ పథకం కూడా సవ్యంగా సాగడం లేదన్నారు. ఏ గ్రామంలో చూసినా భరోసా, రుణమాఫీ అందని రైతులు కోకొల్లలుగా ఉన్నారన్నారు. వీటికి తోడు మళ్లీ వేసిన పంటలు సహితం ఇలా కరెంటు సమస్యలతో ఎండిపోతుంటే రైతుల బాధలు చెప్పనలవి కాదన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 448 మంది అన్న దాతలు ప్రభుత్వ నిర్వాకం వల్ల బలవన్మరణాలకు పాల్పడ్డారన్నారు. ఇంత జరి గినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని సింగిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వంలో ముగ్గురు మంత్రులు ఆర్థిక, వ్యవసాయ, విద్యుత్ శా ఖ సమన్వయంతో పని చేస్తే.. గ్రామాల్లో ఒక్క పంట కూడా ఎండిపో యే కాదని, అలాగే రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు జరిగినా రైతుల మరణాలు ఉండేవి కా దన్నారు. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు సీఎంకు మాజీ సీఎంపై దుమ్మెత్తి పోయడం తప్పా మరొకటి లేదన్నారు. ఎండిన పంటలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా, అక్కడి పొలాల్లో నీటి ట్యాంకరుతో వరి పొలాన్ని తడుపుతున్న తీరును చూసి మాజీ మంత్రి చలిం చిపో యారు. హైదరాబా డ్‌లో ఆటో నడపక జీవ్లానాయక్ తండాకు వచ్చి 3 ఎకరాలు పొలం నాటుకుంటే.. మొత్తం ఎండి పోయింది. జీవ్లా భార్య శాంతమ్మ నాలుగు బోర్లు పని చేయడం లేదని, వరి పొలం మొత్తం ఎండిపో యిందని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ముందు కన్నీరు మున్నీ రైది. తండాలో ఇప్పటి వరకు 20 మందికి చెందిన 40 ఎకరాలకు పైగా వరి పంటలు ఎండిపో యాయని గిరి జనులు మాజీ మంత్రి దృష్టికి తీసుకొ చ్చారు. ఆయన వెంట ధర్మా నా యక్, మాణిక్యం, కృష్ణానాయక్, రూప్లానాయక్, జానుతదితరులున్నారు.

పెద్దగూడెం తండాలో వరి ఎండిందని కన్నీరు పెట్టుకుంటున్న మహిళా రైతు శాంతమ్మ

ఇంకిన ఆశలు

- వంగూరు మండలంలో ఎండిన చెరువులు.. వాడుతున్న పంటలు

వంగూరు, మార్చి 17 : యాసంగి రైతుల పరిస్థితి ఆగమ్యగో చరంగా తయా రైంది. భూగర్భ జలం తగ్గిపోవడంతో పాటుఎంజీకేఎల్ఐ కాల్వ నీరు లేక వట్టిబో యింది. చెరు వులు ఎండిపోయి రైతులు సాగు చేసిన పంటలు వాడిపోయే పరిస్థితి నెలకొన్నది. ముఖ్యంగా ఎంజీకేఎల్ఐ ద్వారా ఈ ప్రాంతానికి వస్తున్న కాల్వ నీరు రావడం లేదు. కేసీఆర్ ప్రభుత్వంలో ఈ కాల్వ ద్వారా కృష్ణా జలాలను మార్చి చివరి నాటికి పారించేవారు. దీంతో వంగూరు మండలంలోని వివిధ గ్రామాల చెరు వులు, కుంటలు జలకళను సంతరించుకునేవి. వ్యవసాయ బోర్లలో నీరు పుష్కలంగా ఉండేది. కానీ నేడు ఆ పరిస్థితి కానరావడం లేదు. ఈ యాసంగిలో రైతులు సాగు చేసిన వేరు శగ పంట దిగు జితో బయటపడినా.. మొక్కజొన్న పంట సాగు ప్రశ్నార్థకంగా మారింది.

నీటి రాక నిలిచిపోవడంతో రైతులు ఆందో ళన చెందుతున్నారు. గాజర గ్రామంలో ఓ రైతు సాగు చేసిన మొక్కజొన్న నీళ్లు లేక ఎండిపో యింది. అలాగే పలు గ్రామాల చెరు వులు సైతం నీళ్లు తే వెల మెబో యాయి.

వంగూరు మండలం సర్వారెడ్డిపల్లిలో నీరు లేక ఎండిపోయిన సదురకుంట

ఎండిపోతున్న వరి పంట

సాగునీటి వివాదం

- దొడగుంటపల్లి చెరువు కట్టకు జేసీబీతో గండికొట్టే ప్రయత్నం
- తరలివచ్చిన పెద్దమందడి అన్నదాతలు
- రెచ్చగొట్టేలా ఇరిగేషన్ డీఈ వ్యవహారం
- అడ్డుకున్న స్థానిక ప్రజలు
- రెండు గ్రామాల రైతుల మధ్య ఉద్రిక్తత
- ఈఈ సర్దుబాటుతో సద్దుమణిగిన సమస్య

దొడగుంటపల్లి ఊర చెరువు కట్టపై ఇరిగేషన్ డీఈ గఫార్‌తో వాదిస్తున్న రైతులు

వనపర్తి, మార్చి 17 (నమస్తే తెలంగాణ) : పెద్దమందడి మండలం దొడగుంటపల్లి ఊర చెరువు కట్టను జేసీబీతో గండి కొట్టి పెద్దమందడి చెరు వుకు నీళ్లు తీసుకెళ్లాలన్న ప్రయత్నాన్ని దొడగుంటపల్లి రైతులు అడ్డుకున్నారు. రెండు గ్రామాల రైతులు చెరు వుకట్టపై పొట్లాటలో నిర్వహించి ప్రజావా ణిలో అదనపు కలెక్టర్ అమ రేందర్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్ట పైభా ఎన్నో ఔషధ మొక్కలు ఉన్నాయని, గుట్టను ఆనుకొని ఉన్న ఇండ్లకు ప్రమాదం జరుగుతుందన్నారు. అదేవిధంగా గుట్ట పైభా పురాతన పైభా వేంకటేశ్వర, లక్ష్మీనర్సిం హస్వామి, చెన్న కేశవ, శివాలయం తదితర దేవాల యాలు ఉన్నాయని వాటిని కాపా డాలని కోరారు. కార్యక్రమంలో మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ అధ్యక్షుడు వెంక ట్రెడ్డి, సభ్యులు దేవ స్వామి, అనిల్‌యాదవ్, లింగయ్య, శ్రీనివా సులు, లక్ష్మ య్య, శ్రీశైలం ఉన్నారు.

డుకోవడం ఉద్రిక్తత వాతావర ణాన్ని కల్పిం చింది. అనంతరం రైతుల సమాచారంతో వచ్చిన ఇరి గేషన్ డీఈ ఎండీ గఫార్ కట్టకు గండి కొడ తామనడంతో రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. రెండు గ్రామాలకు చెందిన రైతు లైభా ప్పటికీ సమస్య మాత్రం ఒక్కటే.. అదే నీళ్ల సమస్య. దీనిపై సోమవారం ఆరు గంటలపాటు రెండు గ్రామాల రైతులు నీటి కోసం తగవులాడుకోవడం కొత్త సమస్యకు తెర లేపింది.

పెద్దమందడి మండలంలోని అధిక గ్రామాల్లో యాసంగి సాగు బావులు పుష్కలంగా చేశారు. చెరువులు, బోరు బావుల ఆధారంగా కూడా వరిపంటలు సాగయ్యాయి. మండలంలోని ఈ గ్రామాలకు కేఎల్ఐలోని పెద్దమందడి బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరందుతుంది. కాల్వ నుంచి చెరువులకు అటు నుంచి పొలాలకు నీరుం దకుంది. ప్రస్తుతం కాల్వలో సాగు నీరు తక్కువగా వస్తుంది. ఈ పరిస్థితిలో దొడగుంటపల్లి ఊర చెరువు కింద దాదాపు 300 ఎకరాలు వరి ఉన్నది. వీరికి ఇంకా నెల రోజులు నీరు పారితే తప్పా పంటలు చేతికి రావు. ఈ గ్రామ చెరు వులో ప్రస్తుతం 80శాతం నీరుంది. ఇంకా రెండు రోజులు కాల్వ నుంచి నీరు వస్తే దొడగుంటపల్లి ఊర చెరువు అలుగు పారుతుంది. ఈ అలుగుపారితే పెద్దమందడి చెరు వుకు కాల్వ నీరు వెళ్తుంది. ఇదిలా ఉంటే.. పెద్దమందడి చెరువు కింద సహితం 550 ఎకరాల వరకు వరి శిస్తు ఉంది. ఇక్కడ కూడా మరో 20 రోజులు నీరందితే చేలన్నీ చేతికి వస్తాయి. ప్రస్తుతం పెద్దమందడి చెరు వులో నీరు పూర్తిగా అయిపో యింది. చెరు వుకు నీరు అర్జంట్‌గా రావాలంటే.. పైన ఉన్న దొడగుంటపల్లి చెరువు కట్టకు గండి పెడితే.. తమ చెరు వుకు నీరు వస్తుందని ఓ 20 మంది పెద్దమందడి రైతులు ఉదయం జేసీబీతో దొడగుంటపల్లి చెరువు కట్టకు చేరుకున్నారు. సమాచారం తెలు సుకున్న దొడగుంటపల్లి రైతులు 50మంది వరకు కట్ట దగ్గరకు పరుగు తీశారు. ఇరువురు రైతులు చెరువు కట్టకు గండిపై వాదనలు చేసుకున్నారు. చివరకు ఇరిగేషన్ డీఈ గఫార్‌కు సమా చారం ఇవ్వగా ఆయన కూడా వచ్చి దొడగుంటపల్లి చెరువు కట్టకు గండి పెట్టి మళ్లీ పూడ్చి పోస్తామని చెప్పడంతో రైతులు తిరగబడినంతపని చేశారు.

ఎట్టి పరిస్థితిలోనూ గండి కొట్టేది లేదని, మీతో జీవో ఉంటే తీసుకురండంటూ రైతు లు డీఈని ఆక్షేపించారు. కాల్వకు నీరు అధికంగా తీసుకొస్తే.. ఒకే రోజు అలుగు పారి పెద్దమందడి చెరు వుకు నీరు వెళ్తుందని రైతులు డీఈతో వాదించారు. చివరకు చిలికి.. చిలికి గాలివానలా సమస్య ఇరి గేషన్ ఈఈ మధుసూదన్ దృష్టికి వెళ్లడంతో హుటా హుటినా ఘటనాస్థలికి చేరుకున్నారు. రెండు గ్రామాల రైతులకు నచ్చజెప్పి దొడగుంటపల్లి చెరువు తూంలో నుంచి పెద్దమందడి చెరువుకు నీరు పోయే విధంగా మాట్లాడడంతో తాత్కాలికంగా సమస్యను సద్దుమణిగింది.



కట్టకు గండికొట్టే విషయంపై రెండు గ్రామాల రైతుల వాదనలు, చెరువుకు గండికొట్టేందుకు తెచ్చిన జేసీబీ

మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రైతులు

బల్మూర్, మార్చి17 : మైలారం గుట్ట మైనింగ్ అనుమతులను వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో నిర్వహించి ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అమరేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్ట పైభా ఎన్నో ఔషధ మొక్కలు ఉన్నాయని, గుట్టను ఆనుకొని ఉన్న ఇండ్లకు ప్రమాదం జరుగుతుందన్నారు. అదేవిధంగా గుట్ట పైభా పురాతన పైభా వేంకటేశ్వర, లక్ష్మీనర్సిం హస్వామి, చెన్న కేశవ, శివాలయం తదితర దేవాల యాలు ఉన్నాయని వాటిని కాపా డాలని కోరారు. కార్యక్రమంలో మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో నిర్వహించి ప్రజావాణిలో అదనపు కలెక్టర్ అమరేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుట్ట పైభా ఎన్నో ఔషధ మొక్కలు ఉన్నాయని, గుట్టను ఆనుకొని ఉన్న ఇండ్లకు ప్రమాదం జరుగుతుందన్నారు. అదేవిధంగా గుట్ట పైభా పురాతన పైభా వేంకటేశ్వర, లక్ష్మీనర్సిం హస్వామి, చెన్న కేశవ, శివాలయం తదితర దేవాల యాలు ఉన్నాయని వాటిని కాపా డాలని కోరారు. కార్యక్రమంలో మైలారం గుట్ట పరిరక్షణ పోరాట కమిటీ అధ్యక్షుడు వెంక ట్రెడ్డి, సభ్యులు దేవ స్వామి, అనిల్‌యాదవ్, లింగయ్య, శ్రీనివా సులు, లక్ష్మ య్య, శ్రీశైలం ఉన్నారు.

మాచారం వద్ద ఆర్టీసీ బస్సు,కారు ఢీ

- ఇద్దరుమృతి..మరొకరికి తీవ్రగాయాలు

క్యాడవర్ డాగ్స్‌తో టన్నెల్‌లోకి వెళ్తున్న స్క్వాడ్ బృందం

జడ్చర్ల టౌన్, మార్చి 17 : టైరు పేలడంతో అదుపుతప్పిన కారు డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొన్న సంఘటన మహబూ బ్‌నగర్ జిల్లాలోని హైవే-44పై చోటు చేసుకున్నది. పోలీసుల కథనం మేరకు.. మహబూ బ్‌ నగ్‌లోని న్యూ ప్రేమ్‌నగర్‌కు చెందిన మాదిరెడ్డి వెంక ట్రెడ్డి(78), అతడి కుమార్తె శ్వేత, మనుమడు హర్షిత్‌రెడ్డి(24) ముగ్గురు కలసి సోమవారం ఉదయం హైదరా బాద్ నుంచి కారులో బయలు దేరారు. జడ్చర్ల మండలం మాచారం గ్రామ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే కారు వెనుక టైరు పెద్ద శబ్దంతో పేలడంతో ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్‌ను దాటి అవతల రోడ్డుపైకి దూసుకెళ్లింది. అదే సమయంలో జడ్చర్ల నుంచి హైదరా బాద్‌కు వెళ్తున్న మహబూబ్‌నగర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును కారు ఢీకొ ట్టింది. కారులో ఇరుక్కున ముగ్గురిని స్థానికులు గుర్తించి బయటకు తీసి చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో జనరల్ దవాఖానకు తరలిం చారు. తీవ్రంగా గాయపడ్డ వెంక ట్రెడ్డి, హర్షిత్‌రెడ్డి మృతి చెందగా, శ్వేత గాయాలతో చికిత్స పొందుతున్నట్లు పోలీసులు తెలిపారు.

తల్లిదండ్రులను గౌరవించాలి


పెదిరిపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో తల్లిదండ్రుల పాదపూజలో పాల్గొన్న విద్యార్థులు

- తల్లిదండ్రులు జీవితానికి ప్రథమ గురువులు
- అదనపు కలెక్టర్ బెన్‌షాలం

మద్దూర్(కొత్తపల్లి)మార్చి17 : తల్లిదండ్రులు జీవితానికి ప్రథమ గురువులని నారాయణపేట అదనపు కలెక్టర్ బెన్‌షాలం అన్నారు. సోమవారం మండలంలోని పెదిరిపాడు జెడ్పీహె చ్‌ఎస్‌లో వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులతో తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని, అదే విధంగా పరీక్షలంటే భయాన్ని వీడాలని సూ చించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులకు కొన్ని రోజులపాటు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉండి పరీక్షలకు సన్నద్ధం కావాలని, పదిలో 10 జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువాలని వివరిం చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, డీఈవో గోవిందరాజులు, హెచ్‌ఎం బాల కిష్టప్ప, ఉపా ధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

- ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లోకి మరోసారి వెళ్లిన క్యాడవర్ డాగ్స్

క్యాడవర్ డాగ్స్‌తో టన్నెల్‌లోకి వెళ్తున్న టీం

అచ్చంపేట, మార్చి 17 : దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఏడుగురి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ కొన సాగుతున్నది. డీ-1, డీ-2 ప్రదేశాల్లో తవ్వకాలు ముమ్మరం చేశారు. టన్నె ల్‌లో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు 24 రోజులుగా సహాయక బృందాలు అన్వేషణ చేస్తున్నాయి. డీ-1ప్రదేశంలో భారీగా నీరు ఉబికి వస్తుండడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. టన్నె ల్‌లో చిక్కుకున్న వారి ఆచూకీ ఎంతకూ జాడ తెలియకపోవడంతో మరో సారి కేరళ క్యాడవర్ డాగ్స్‌తో మరో సారి గుర్తించే దకు టన్నె ల్‌లోకి తీసుకెళ్లారు. సహాయక చర్యలకు టన్నెల్ బోరింగ్ మిషన్ అడ్డంకిగా మారడంతో టీబీఎం మిషన్ భాగాలను దక్షిణ మధ్యరైల్వే బృందం గ్యాస్‌కట్టర్ ద్వారా కటింగ్‌చేసి లోకో ట్రైన్ ద్వారా బయటకు పంపుతున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్‌మైనర్స్ బృందాలు, డీ-1, డీ-2 ప్రదేశాల్లో సహాయక చర్యలు చేపడుతున్నారు. టన్నె ల్‌లో సహాయక చర్యలు వేగవంతం చేసేందుకు అన్వి రోబోటిక్స్ సంస్థకు చెందిన అటానమస్ హైడ్రాలిక్ పవర్డ్ రోబో ను లోపలికి పంపిం చారు. రోబోలకు లోపల సాంకేతిక సమస్యలు తలెత్తడంతో సహాయక చర్యలు ఆలస్యం అవుతున్నాయి. ఈ రోజు రాత్రి నుంచి లేదా రేపటి నుంచి రోబోలు పని ప్రారంభిస్తాయని అధికారులు అంటున్నారు.

రోబోలకు నెట్‌వర్క్ సేవలు అందక అంతరాయం ఏర్పడింది. రోబోకు 5జీ నెట్‌వర్క్ ఉండాలి, కానీ అక్కడ 3జీ నెట్‌వర్క్ ఉంది. దీంతో నెట్‌వర్క్ అందకపోవడంతో రోబోను 3జీతో సేవలు అందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. టన్నెల్ ఆఫీసు వద్ద జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ సహాయక చర్యలపై ఎప్పటికపుడు సమీక్షలు నిర్వహి స్తున్నారు.